క్లుప్తంగా

నేడు మంత్రి పర్యటన

కళ్యాణదుర్గం: మండలంలోని చాపిరి గ్రామంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ హాజరుకానున్నారు. ఈ మేరకు గురువారం మంత్రి క్యాంపు కార్యాలయ ప్రతినిధులు ఓ ప్రకటన విడుదల చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు శెట్టూరు మండలంలోని పెరుగుపాళ్యం గ్రామంలో గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి ప్రారంభించనున్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

గొర్రెల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి


అవగాహన కల్పిస్తున్న రామసుబ్బారెడ్డి

కంబదూరు: గొర్రెల పెంపకంలో తగిన జాగ్రత్తలు తీసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్యాపిలి సహాయ సంచాలకుడు రామసుబ్బారెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలో గొర్రెల కాపరులకు సన్న జీవాల పెంపకంలో చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులు, పిల్లల సంరక్షణ, అంటువ్యాధుల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలింగేశ్వర్‌రెడి పాల్గొన్నారు.

పేదలకు అండగా 'వైఎస్సార్ బీమా'


బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప


రాయదుర్గంటౌన్: వైఎస్సార్ బీమా పథకం పేదలకు అండగా ఉంటోందని మున్సిపల్ చైర్ పర్సన్ పొరాళ్ల శిల్ప అన్నారు. పట్టణంలోని 2వ వార్డు కళ్లీమఠం ఏరియాలో తట్టే బసవరాజు అనారోగ్యంతో మృతి చెందాడు. వైఎస్సార్ బీమా కింద రూ.10 వేలు తక్షణ సాయాన్ని గురువారం మృతుడి తల్లి, నామిని హనుమక్కకు అందజేశారు. బీమా కింద మిగతా రూ.90 వేలు త్వరలో నామినీ ఖాతాకు జమ అవుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శారదాదేవి, కో ఆప్షన్ సభ్యుడు నజీర్, వార్డు ఇన్‌చార్జ్ భీమనపల్లి దివాకర్, నిజాముద్దీన్, సచివాలయ కార్యదర్శి శివమూర్తి, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణం పరిశీలన


ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

ఉరవకొండ: మండలంలోని చిన్నముష్టూరు సమీపంలో కల్లబండ ఆంజినేస్వామి స్వామి ఆలయ నిర్మాణ పనులను ఎమ్మెల్సీ, ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ వై.శివరామిరెడ్డి గురువారం స్థానికులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ టీటీడీ శ్రీవాణి ట్రస్టు ద్వారా ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయించామన్నారు. ఇంకా ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో ఆలయ నిర్మాణానికి ఆయా గ్రామస్తులు ముందుకొస్తే రూ.10 లక్షలు మంజూరు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా చిన్నముష్టూరు గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ రమణయాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎర్రిస్వామి, తిప్పారెడ్డి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఐరన్ వంతెన పునరుద్ధరణ


ఐరన్ వంతెన ఏర్పాటు చేస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్: మండలంలోని దర్గాహొన్నూరు–మీనహళ్లి గ్రామాల మధ్య ఉన్న హెచ్చెల్సీ కాలువపై నిర్మించిన వంతెన 2020లో కూలడంతో పొలాలకు వెళ్లడానికి 2021లో ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి సహాయంతో రైతులు చందాలు వేసుకుని రూ.3 లక్షలు ఖర్చు చేసి కాలినడక ఐరన్ బ్రిడ్జిని ఏర్పాటు చేసుకున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 26న నీటి ఉధృతికి ఐరన్ వంతెన మళ్లీ కూలింది. హెచ్చెల్సీ ప్రధానకాలువ దాటుకుని అవతలివైపున ఉన్న భూములు, వ్యాసాపురం, నింబగల్లు, ఉరవకొండ చేరుకునేందుకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తాయి. హెచ్చెల్సీ అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులంతా మళ్లీ ఏకమై కూలిపోయిన ఐరన్ వంతెన నిర్మాణం చేపట్టారు. కాలినడక ఐరన్ వంతెన ఏర్పాటు చేసుకుని రాకపోకలు కొనసాగిస్తున్నారు.

'సురక్ష'తో మెరుగైన వైద్య సేవలు


రాయదుర్గంటౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి


కంబదూరు: ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న జానపద, సృజనాత్మక అకాడమీ రాష్ట్ర డైరెక్టర్ బాబురెడ్డి


ఉరవకొండ మండలం నింబగల్లులో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

● 'జగనన్న ఆరోగ్య సురక్ష' భారీ స్పందన

రాయదుర్గంటౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా నిరుపేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, అర్బన్ హెల్త్ సెంటర్ల కో ఆర్డినేటర్ డాక్టర్ సందేశ్‌కుమార్ తెలిపారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ అభ్యుదయ స్కూల్‌లో 14వ సచివాలయం పరిధిలోని 23, 24 వార్డుల వారికి జగనన్న ఆరోగ్య సురక్ష మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. కౌన్సిలర్లు పద్మజ, షబ్బీర్ హాజరై శిబిరం ప్రారంభించారు. దాదాపు 372 మంది వైద్య సేవలు పొందారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని బీఎన్‌హళ్లి లో ఎంపీడీఓ కొండయ్య టీం ఆధ్వర్యంలో గురువారం ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 352 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గొల్ల చంద్రకళ, నాయకులు రాయంపల్లి రామాంజనేయులు, రేకులకుంట శివారెడ్డి, స్టోర్ డీలర్ తిప్పేస్వామి, రాయంపల్లి నగేష్ , వైద్యులు రాజేంద్ర ప్రసాద్, మాధవ్, మోహన్‌కుమార్, ఎంఈఓ వెంకటరమేష్, పంచాయతీ కార్యదర్శి శోభ పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని ఏలంజి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాసులు, వైద్యాధికారిణి గీతాభార్గవి, ఎంపీటీసీ కొత్తూరు తిమ్మప్ప, ఈఓపీఆర్‌డీ విజయమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకుడు తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు: మండలంలోని పులచెర్ల గ్రామంలో గురువారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' హెల్త్ క్యాంపులో 361 మందికి డాక్టర్లు వైద్యపరీక్షలు చేశారు. డాక్టర్లు సంధ్య, చంద్రమనోహర్, పులచెర్ల, గోపులాపురం సర్పంచులు బోయ రవి, ప్రకాష్‌చౌదరి, ఎంపీటీసీ గంగమ్మ, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్‌డీ గూడెన్న తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: పేదల ఆరోగ్య సంరక్షణే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని వైస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ అన్నారు. గురువారం మండలంలోని నింబగల్లు ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని సర్పంచ్ సునీత, ఎంపీటీసీ ఈశ్వర్‌తో కలిసి వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీ ప్రారంభించారు. శిబిరంలో దాదాపు 600 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అమృతరాజ్, వైఎస్సాఆర్‌సీపీ నాయకులు ఓబుళేసు, చిదంబరి,నిర్మలమ్మ, హనుమప్ప పాల్గొన్నారు.

కూడేరు: మండలంలోని చోళసముద్రంలో గురువారం ఎంపీటీసీ నాగభూషణ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి జనం క్యూకట్టారు. సుమారు 300 మంది వైద్య సేవలు పొందారు.కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంకే బాషా, డాక్టర్ సరిత, ఈఓఆర్డీ లక్ష్మీనరసమ్మ, వైఎస్సార్‌సీపీ నేతలు గంగమ్మ, పెన్నహోబులేసు, ఎర్రిస్వామి, గంగాధర్, పంచాయతీ కార్యదర్శి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విడపనకల్లు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని జెడ్పీటీసీ హనుమంతు, జేసీఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని హవళిగి సచివాలయం–1 పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం సర్పంచ్ గీతమ్మ అధ్యక్షతన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజమ్మ, కళావతి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని హులికల్లులో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 243 మందికి చికిత్స చేసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు విజేంద్ర, ప్రత్యూష, శివకుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఓబులమ్మ, సచివాలయ కన్వీనర్ మల్లికార్జున, ఎంపీటీసీ హనుమంతరెడ్డి, నాయకులు ఇట్లంపల్లి దొణస్వామి, సురేష్, బడప్ప, సుబ్బన్న, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం–2లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును నిర్వహించారు. డాక్టర్లు ఆసియ, ప్రసన్నకుమార్, ప్రవీణ్ కుమార్‌లు సుమారు 325 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు నీలిశంకరప్ప, వైస్ ఎంపీపీ భీమేష్ తదితరులు దృష్టిలోపం ఉన్నవారికి కంటి అద్దాలను, ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తిమ్మప్ప, ఎంపీడీపీ సుధాకర్ రాజు, డిప్యూటీ తహసీల్దార్ నారాయణస్వామి, సీడీపీఓ వనజ అక్కమ్మ, ఎంపీటీసీ మల్లేష్, వార్డు మెంబర్లు రాజు, పవన్, సచివాలయ కన్వీనర్ కిరణ్, కార్యదర్శి అనురాధ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండంలోని బొమ్మగానిపల్లిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, సర్పంచ్ ఆదినారాయణరెడ్డి , వైస్ ఎంపీపీ వెంకటేశ్‌నాయక్, ఎంపీడీఓ దాసానాయక్, తహసీల్దార్ బాలకిషన్ , ఏఓ నందకిశోర్, పంచాయతీ కార్యదర్శి కవిత తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని మారెంపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు బాలాజీనాయక్, రామ్‌కిషోర్, ఉమామహేష్, ప్రణీత, ఓంకారయ్య, కనకప్రియ దాదాపు 238 మందికి వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహమూర్తి, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీటీసీ ఈరన్న , సీహెచ్‌ఓ మురళీధర్, సూపర్‌వైజర్ ఆదిబయమ్మ తదితరులు పాల్గొన్నారు.


రాయదుర్గం మండలం బీఎన్‌హళ్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం


కణేకల్లు మండలం పులచెర్లలో..


కూడేరు మండలంలోని చోళసముద్రంలో..


కళ్యాణదుర్గంలో ..


విడపనకల్లు మండలం హవళిగిలో సురక్ష బ్రోచర్లు విడుదల చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


బ్రహ్మసముద్రం మండలం బొమ్మగానిపల్లిలో కళ్ల జోడు అందజేస్తున్న దృశ్యం

చిరుధాన్యాల సాగుతో ఆర్థికాభివృద్ధి

–జిల్లా వ్యవసాధికారిణి ఉమామహేశ్వరమ్మ

కూడేరు: రైతులు ఆర్థికంగా గట్టెక్కాలంటే వేరుశనగ వంటి ఏకరూప పంట సాగుకు స్వస్తి పలికి చిరుధాన్యాల పంటలను సాగు చేయాలని జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ సూచించారు. గురువారం మండలంలోని జల్లిపల్లిలో ఆర్డీటీ ఆధ్వర్యంలో రైతు రామాంజనమ్మ పొలం వద్ద చిరుధాన్యాల సాగుపై క్షేత్రసాయి దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వర్షాభావంతో పంటలు దెబ్బతిన్న సమయంలో ఆర్డీటీ ఆధ్వర్యంలో అనుసరించిన రక్షక తడుల విధానం ప్రయోజనకరంగా ఉందన్నారు.తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడిని అందించే మిశ్రమ పంటలు సాగు చేయడానికి రైతులు ఆసక్తి చూపాలన్నారు. ఏఎఫ్ ఎకాలజీ సెక్టార్ డైరెక్టర్ నాగేశ్వరరెడ్డి, సీఈఓ మురళి, రేకులకుంట వ్యవసాయ శాస్త్రవేత్తలు చంద్రమోహన్ రెడ్డి, పవన్ కుమార్‌రెడ్డి, ఎస్ఏడీఎల్ కోఆర్డినేటర్ రుద్రప్ప, ఏఎల్‌పీ కోఆర్డినేటర్ రిజ్వానా, ఎంఎల్‌టీ నారాయణ రెడ్డి, ఏఓ విజయ కుమార్, సిబ్బంది వీరభద్రప్ప, రమేష్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ

దెబ్బతిన్న పంటల పరిశీలన

బుక్కరాయసముద్రం మండలం రేకులకుంటకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలు చంద్రమోహన్‌రెడ్డి , పవన్‌కుమార్‌రెడ్డి గురువారం కూడేరు మండలంలోని ముద్దలాపురం, జల్లిపల్లి, కూడేరు గ్రామాల్లో పర్యటించారు. వర్షాభావంతో దెబ్బతిన్న వేరుశనగ, ఆముదం, కంది పంటలను పరిశీలించారు. పంటలకు సోకే తెగుళ్లు, నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించాలని ఏఓ విజయ కుమార్‌కు సూచించారు.

సృజనాత్మకత వెలికితీయడానికే 'ఆర్ట్ ఫెస్టివల్'

శెట్టూరు: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఆర్ట్ ఫెస్టివల్స్ ఉపయోగపడతాయని ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ సుబ్బరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్డీటీ ఫీల్డ్ కార్యాలయంలో ఐదో తరగతి విద్యార్థులకు ఆర్ట్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. శెట్టూరు, బ్రహ్మసముద్రం మండలాల్లోని వివిధ గ్రామాల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రంగోలీ, హ్యాండ్ రైటింగ్, బంకమట్టి, ప్రకృతిలో దొరికే వస్తువులతో బొమ్మల తయారీ, పేపర్ కటింగ్, పిక్చర్ పెయింటింగ్ నిర్వహించారు. శెట్టూరు సాయి భువనశ్రీ, వెస్ట్ కోడిపల్లి శ్రీలేఖ, ఎరడికెర సాద్విక్, చిన్నంపల్లి కార్తీక్ వర్మ, శెట్టూరు దివ్య, ఎస్ కోండాపురం రిషి ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో ఏటీఎల్ బాషా, ఉపాధ్యాయులు జయలక్ష్మి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

పేదల బతుకులు మార్చేలా జగనన్న పాలన


రాయదుర్గంటౌన్: పేదల బతుకులు మార్చేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అన్నారు. గతంలో ఎవరూ ఆదుకోని విధంగా టైలర్లు, రజకులు, నాయీబ్రాహ్మణులకు నాలుగో విడత జగనన్న చేదోడు పథకం కింద ఆర్థికసాయం చేయడం హర్షణీయమన్నారు. గురువారం జగనన్న చేదోడు పథకం కింద ఎమ్మిగనూరులో సీఎం వైఎస్ జగన్ బటన్‌నొక్కి ఆర్థికసాయం అందజేసే కార్యక్రమాన్ని ఆమె పట్టణంలోని 1వ సచివాలయంలో లబ్ధిదారులతో కలసి వీక్షించారు. రాయదుర్గంలో 458 మంది టైలర్లు, రజకులు, నాయీబ్రాహ్మణ అక్కచెల్లమ్మలకు చేదోడు స్కీమ్ కింద లబ్ధి చేకూరిందన్నారు. 2024 ఎన్నికల్లో మరోసారి జగనన్నను ఆశీర్వదించి సంక్షేమ పథకాలను పదిలం చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శారదాదేవి, 1వ వార్డు ఇన్‌చార్జ్ భీమనపల్లి దివాకర్, పొరాళ్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


జగనన్న చేదోడు కార్యక్రమాన్ని వీక్షిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప

మహాచండిగా అమ్మవారు


ఉరవకొండ: మహాచండి అలంకరణలో జగదీశ్వరీ అమ్మవారు


చాముండేశ్వరి అలంకరణలో ఉరగాద్రి చౌడేశ్వరీ


రాయదుర్గంటౌన్: ధనలక్ష్మీ అలంకరణలో చౌడేశ్వరీదేవి


కణేకల్లు: అష్టలక్ష్మీ అవతారంలో అమ్మవారు

ఉరవకొండ: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉరవకొండలోని జగదీశ్వరీ అమ్మవారి ఆలయంలో గురువారం మహాచండీదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త గాజుల శ్యామలమ్మ ఆధ్వర్యంలో వేదపండితులు మహచండీదేవి హోమం, నవదుర్గా హోమం, గోపూజ చేపట్టారు. అలాగే ఉరగాద్రి చౌడేశ్వరీ ఆలయంలో అమ్మవారు చాముండేశ్వరీగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఆలయ ధర్మకర్త కొత్త శ్రీనివాసులు ఆధ్వర్యంలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కోటలో వెలసిన నగరేశ్వరీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీ మాత భక్తులకు సంతానలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. నేసేపేటలో వెలసిన చౌడేశ్వరీదేవి అమ్మవారు ధనలక్ష్మీ అలంకరణ ఆకట్టుకుంది. దాదాపు రూ.1.50 లక్షల నగదు నోట్లతో అమ్మవారిని అలకరించారు. అలాగే ఓబుళాచారి రోడ్డు వద్ద బన్ని మహంకాళమ్మ ఆలయం, శాంతినగర్‌లోని పెద్ద బన్ని మహంకాళి, హటకేశ్వరస్వామి ఆలయంలో పార్వతీదేవి, కోటలోని కంసలవీధి వెలసిన కాళికాంబదేవి, లక్ష్మీబజార్‌లో వెలసిన శ్రీముదుగులమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా పట్టణంలోని ప్రజాపిత ఈశ్వరీయ విశ్వ విద్యాలయం(ఓంశాంతి)లో గురువారం రాత్రి నవదుర్గ దేవీల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.

కణేకల్లు: పట్టణంలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో అమ్మవారు గురువారం అష్టలక్ష్మీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారికి పూజలు నిర్వహించారు.

కళ్యాణదుర్గం: స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో స్వర్ణ మహాలక్ష్మి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్యం సంఘం మహిళలు, భక్తులు పాల్గొన్నారు.


రాయదుర్గంటౌన్: ఓంశాంతి నిలయంలో ఆకట్టుకున్న నవదుర్గల దర్శనం

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

వజ్రకరూరు: మండల కేంద్రంలోని లలితా త్రిపుర సుందరీదేవి ఆలయంలో గురువారం ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు అభిషేకం, అర్చనలు, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగం చేపట్టారు. అనంతరం చండీహోమం నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో అమ్మవారి విగ్రహాన్ని ఉంచి గ్రామోత్సవం చేపట్టారు. వజ్రకరూరుతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.


అమ్మవారి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

మల్లిపల్లిలో పశు వైద్య శిబిరం

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని మల్లిపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా పశు గణాభివృద్ధి అధికారి డాక్టర్ టీవీ సుధాకర్, డాక్టర్ ఏడీఏహెచ్ శ్రీనివాసగుప్త ఆధ్వర్యంలో 99 దీర్ఘకాలిక వ్యాధి పశువులు, 41 గొడ్డుమోతు పశువులకు వైద్యం చేశారు. 27 లేగ దూడలకు నట్టల నివారణ మందులు అందించారు. అనంతరం పాడి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పశు వైద్యులు మంజునాథ్, విజయ కుమారి, పుల్లారెడ్డి, నాగరాజు, సతీష్, రైతులు పాలొన్నారు.

రైతులకు అన్న ప్రసాదం పంపిణీ

ఉరవకొండ: జైకిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతు దేవుళ్లకు అన్నప్రసాదం అనే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నాగమల్లి ఓబుళేసు ఆధ్వర్యంలో వందలాది మంది రైతులు, కూలీలకు పొలాల్లోనే అన్నప్రసాదం అందించారు. కార్యక్రమాన్ని గవిమఠం ఉత్తరాధికారి కరి బసవ రాజేంద్రస్వామి ప్రారంభించారు. ఫౌండేషన్ సభ్యులు నాగమల్లి రజనికుమారి, గోపాల్, వంశీకృష్ణబాబు, సురేంద్ర, రమేష్, పురుషోత్తం, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఎస్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

రాయదుర్గం రూరల్: మండలంలోని టి.వీరాపురంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కొండయ్య గురువారం తెలిపారు. ప్రజాప్రతినిధులతో పాటు అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, వలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గుమ్మఘట్ట: మండలంలోని పులకుంట గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి గురువారం తెలిపారు. గ్రామస్తులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ద్విచక్రవాహనం చోరీ

కూడేరు: స్థానిక ట్రాన్స్ కో కార్యాలయం ఎదుట అనంతపురం–బళ్లారి ప్రధాన రహదారి పక్కనే నివాసమున్న ఈడిగ వెంకటేష్‌కు చెందిన ద్విచక్ర వాహనాన్ని (బజాజ్ సీటీ100) బుధవారం అర్ధ రాత్రి దాటాక గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గురువారం బాధితుడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఇంటి ముందు తాళం వేసిన వాహనాన్ని ఎత్తుకెళ్లారని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. కాగా వరుస చోరీలతో మండలవాసులు బెంబేలెత్తుతున్నారు. ఈ నెల 4న కూడేరులో ప్రభుత్వ వైన్‌షాపులో చోరీ, 8న జల్లిపల్లిలోని పొలంలో ఏర్పాటు చేసిన మినీ ట్రాన్స్‌ఫార్మర్ పగల గొట్టి అందులోని పరికరాలను దొంగలు ఎత్తుకెళ్లారు. పోలీసులు నిఘా పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

కారు బోల్తా.. ముగ్గురికి గాయాలు

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని శీబాయి, హనిమిరెడ్డిపల్లి గ్రామాల మధ్యలో గురువారం అనంతపురం ప్రధాన రహదారిపై వేగం నియంత్రించలేక కారు బోల్తా పడింది. కళ్యాణదుర్గం నుంచి అనంతపురం వైపు వెళుతున్న కారు శీబాయి దాటిన వెంటనే ఓ మలుపు వద్ద వేగం నియంత్రించలేక పక్కన ఉన్న గుంతలోకి దూసుకుపోయి బోల్తా కొట్టింది. ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. స్థానికులు వెంటనే క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

బెళుగుప్ప: ఉరవకొండ రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్ గురువారం బెళుగుప్ప పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కల్పించే వారిపై కఠినచర్యలు చేడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐని ప్రజాప్రతినిధులు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు కలసి ఘనం సన్మానించారు.

'దుర్గం' టీడీపీలో భగ్గుమన్న విభేదాలు..?

● భంభంస్వామి ఆశ్రమం వద్ద అసంతృప్తి నేతల రహస్య సమావేశం



రాయదుర్గం: రాయదుర్గం టీడీపీలో ముసలం మొదలైంది. పార్టీ నేతల మధ్య అంతర్గత పోరు తార స్థాయికి చేరింది. టీడీపీ జిల్లా అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు సొంత నియోజకవర్గంలోనే గ్రూపు తగాదాలు రచ్చకెక్కాయి. గత 12 ఏళ్ల నుంచి ఒకే వ్యక్తికి పార్టీ మండల కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించడం, ఆయన కనుసన్నల్లోనే పార్టీ వ్యవహారాలు నడిపిస్తుండడంపై ముఖ్యనాయకులు కొందరు అగ్గిమీద గుగ్గిలమయ్యారు. ఈ కారణంగా గురువారం పట్టణంలోని భంభంస్వామి ఆశ్రమం వద్ద ‹కాలువ› వ్యతిరేకవర్గం రహస్య సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. పట్టణానికి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉండే ఓ గ్రామానికి చెందిన టీడీపీ నేత, సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ భేటీకి ప్రతి గ్రామం నుంచి పది మంది దాకా ఆ పార్టీ ముఖ్య నాయకులు తరలివచ్చారు. పార్టీలో ఒంటెద్దు పోకడగా వ్యవహరిస్తున్న కన్వీనర్ తీరు పట్ల తీవ్రస్థాయిలో వ్యతిరేకత వ్యక్తం చేసినట్లు తెలిసింది. అతడ్ని మార్చక పోతే మూకుమ్మడిగా రాజీనామాలు చేసి ప్రత్యామ్నాయ కార్యచరణ సిద్ధం చేసుకున్నట్లు పార్టీ వర్గాల ద్వారా సమాచారం బయటకు పొక్కింది.

కాలవ వ్యవహారశైలిపై మండిపాటు

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు తన చుట్టూ కొందర్ని కోటరీగా ఏర్పాటు చేసుకుని పార్టీ కోసం కష్టపడే నాయకులపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారనే అభియోగాలు నేతల మధ్య వెల్లడైనట్టు తెలిసింది. ఆయన వ్యవహారశైలి వల్ల ఇప్పటికే అనేక మంది సీనియర్లు పార్టీకి దూరమయ్యారనే ఆరోపణలు సర్వత్రా వెల్లడవుతున్నాయి. గ్రూపులు ఇక్కడితో ఆగుతాయా..? లేక ప్రతి మండలంలోనూ ఇలాంటి రహస్య సమావేశాలు జరుగవచ్చా..? అనే అనుమానాలు సర్వాత్రా వ్యక్తమవుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో టీడీపీ టిక్కెట్ స్థానికులకే ఇవ్వాలనే వాదన గతంలోనే తెరమీదికి వచ్చింది. ఈ విషయంపై ఇటీవల పార్టీలోని కొందరు సీనియర్లు కర్ణాటక రాష్ట్రం బళ్లారిలో రహస్యంగా సమావేశం నిర్వహించి చర్చించుకున్నారు. ఇలాంటి పరిణామాలు ఎక్కడికి దారితీస్తాయో అర్థం కాని పరిస్థితి అంటూ టీడీపీ ముఖ్యనాయకులు కొందరు మదన పడుతున్నారు.